# మీనరాశిఫలితములు

పూర్వాభాద్ర: 4పా. ఉ.భాద్ర: 1,2,3,4పా
రేవతి: 1,2,3,4 పాదములు



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 8 | వ్యయం | - | 11 |
| రాజపూజ్యం | - | 1 | అవమానం | - | 2 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 7ట రజితమూర్తి. తదుపరి 8ట తామ్ర మూర్తి. శని వత్సరమంతయు 10ట తామ్రమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 6ట, కేతువు 12ట తామ్రమూర్తులు తదుపరి రాహువు 5ట, కేతువు 11ట లోహమూర్తులు.

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు సప్తమ స్థానంలోను తదుపరి వత్సరమంతయు అష్టమమందు సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు రాజ్యస్థానంలో జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వక్రించే భాగ్యంలోను తదుపరి వత్సరమంతయు రాజ్యస్థానంలోను సంచరించును. రాహువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు షష్ఠస్థానంలోను వత్సరమంతయు పంచమంలో సంచరించును. కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు వ్యయమందు తదుపరి సంవత్సరమంతయు లాభమందు సంచరించును. ఈ రాశివారికి సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు గురుబలముచే ఆరోగ్యము, ఐశ్వర్యము, తదుపరి అష్టమరాశి సంచారం స్థానచలనమును, ధననష్టమును కలిగించును. శని రాజ్యస్థాన సంచార కాలంలో కార్యహాని కలిగించును. భాగ్యస్థాన సంచార సుఖలోపం, రాహువు షష్ఠరాశి సంచార కాలం కార్యహాని కలిగించును. పంచమరాశి సంచారకాలంలో ధననష్టమును, పుత్రమూలక క్లేశములు, బుద్ధి మాంద్యములను కలిగించును. కేతువు వ్యయరాశి సంచారకాలంలో సుఖం, ధనలాభమును కలిగించును. గురుడు సెప్టెంబరు 12 వరకును, జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకును రాహువు సంవత్సర ప్రారంభంలోను సామాన్యముగా బలము కలిగి యుండిరి. శని బలము లేదు. కావున ఈ రాశివారు విద్యార్థులు కష్టపడినను ఫలితములను సాధించలేరు. ఉపాధ్యాయులకు స్థానచలనములు, అధికారుల ఆగ్రహమునకు గురియగుదురు. వైద్యులు, న్యాయవాదులు తమతమ వృత్తి యందు గౌరవమును పొందలేరు. నాయకులు కొంత అవమానములను పొందుదురు. వ్యాపారులు లాభముల నార్జించలేరు. వ్యవసాయదారులకు రెండు పంటలు ఫలితము సామాన్యము. ఫైనాన్స్, పాడిపరిశ్రమ, పౌల్ట్రీలు, వృత్తి పనివారలకు కొంత నష్టములను అనుభవింతురు. కళాకారులకు కొంత సామాన్యము.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 3. 1, 2, 5, 9 తేదీలు, సంఖ్యలు, ఆది, సోమ, గురువారములు కలసిన మరింత మేలు కలుగును. ఈ రాశివారు అష్టమ గురుని దోష నివారణకు ఈశ్వరాభిషేకములు జరుపుట, ఈశ్వర, దత్తాత్రేయ స్తోత్ర పారాయణలు చేయవలయును. శని రాజ్యస్థాన దోష నివారణకు శివాభిషేకములు, మందపల్లిలో జరిపి శనివార నియమములు పాటించవలయును. వ్యయ, కేతు దోష నివారణకు దుర్గా స్తోత్ర పారాయణలు, సుబ్రహ్మణ్య ఆరాధన జరుపవలెను.

telugucalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.